


రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## సత్యసాయి ఉత్సవాలకు కలెక్టర్‌కు ఆహ్వానం



**తాండూరు,అక్టోబరు25, ప్రభాతవార్త :** పుట్టపర్తి సత్యసాయి శతజయంతి ఉత్సవాలలో పాల్గొనాలని సత్యసాయి సేవా సమితి ప్రతినిధులు వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను కోరారు. సత్యసాయి సమితి జిల్లా అధ్యక్షులు జగదీశ్వర్‌సింగ్ ఠాకూర్ ఆద్వర్యంలో శనివారం జిల్లా కలెక్టర్‌ను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్బంగా జగదీశ్వర్ సింగ్ మాట్లాడుతూ.. వచ్చే నెల నవంబరు 23న పుట్టపర్తి సత్యసాయి జన్మదినాన్ని పురష్కరించుకొని శతజయంతి ఉత్సవాలను వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. పుట్టపర్తి సాయి మందిరంతో పాటు, తాండూరు, వికారాబాద్‌లోని సత్యసాయి మందిరాల్లో వేడుకలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. అంతేకాకుండా ప్రతి ఆదివారం సాయిమందిరాల్లో అన్నదాన కార్యక్రమాలను కూడ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. శతజయంతి ఉత్సవాలలో సత్య సాయి భక్తులతో పాటు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ో జిల్లా మాజీ కన్వీనర్ సురేందర్ పటేల్, తాండూరు కన్వీనర్ వీరేశం గౌడ్, రవీందర్, సత్యనారాయణగౌడ్, మహిళా కన్వీనర్ సిద్దమ్మపాల్గొన్నారు.

## అప్పాయిపల్లి గ్రామ కెడిపి,జేఏసీ కన్వీనర్‌గా నరేందర్ సింగ్

కొడంగల్,అక్టోబర్ 25ప్రభాతవార్త

అప్పాయిపల్లి గ్రామ కెడిపి,జేఏసీ కన్వీనర్‌గా గ్రామానికి చెందిన నరేందర్‌సింగ్‌ను ఎన్నుకున్నారు.గ్రామాల వారిగా కమిటీ ఏర్పాటులో భాగంగా అప్పాయిపల్లి గ్రామకమిటీని ఎన్నుకున్నట్లు కొడంగల్ అభివృద్ది పరిరక్షణ కమిటీ కోకన్వీనర్ ఎర్రన్‌పల్లి శ్రీనివాస్ తెలిపారు.కన్వీనర్‌గా నరేందర్‌సింగ్,సలహాదారులుగా దత్తుసింగ్,శివకుమార్‌సింగ్,దేశభాయ్ మల్లప్ప, మోతిసింగ్, కోకన్వీనర్‌గాకిష్టప్ప,వెంకటప్ప,రవీందర్‌గౌడ్,సభ్యులుగా అశోక్‌గౌడ్ నారాయణ, బాలప్ప,లక్ష్మప్ప, హనుమంతు,బీరప్పలను ఎన్నుకున్నారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అప్పాయిపల్లి గ్రామంలో మెడికల్, వెటర్నరీ, నర్సింగ్,సమీకృత గురుకుల పాఠశాలలు ఎక్కడైతే శంకుస్దాపన చేశారో అక్కడే నిర్మించాలని అన్నారు.ఈ ప్రాంతం ఇప్పటికే వెనుకబడిందని,విద్య,వైద్యం,ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అధికారంలోకి వచ్చి మీ వ్యక్తిగత స్వార్ధం కకోసం వేరే ప్రాంతాలకు తరలించడం సరైన పద్దతి కాదన్నారు.ఇచ్చిన మాట ప్రకారం ఇక్కడే మెడికల్ కళాశాల నిర్మించకపోతే పెద్ద ఎత్తున పాదయాత్రతో ఆందోళన కార్యక్రమాలను ఉదృతం చేస్తామన్నారు.

## దేవాలయ పరిరక్షణకు కృషి చేస్తా

-జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్



శివ పార్వతుల దేవాలయంలో పూజా కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ ప్రతీక్‌జైన్

**వికారాబాద్, అక్టోబర్25, ప్రభాతవార్తః** నవాబ్‌పేట మండలం,ఎల్లకొండ గ్రామంలోని శివ పార్వతుల దేవాలయంలో ఉన్న పురాతన జైన విగ్రహాల ు పరిరక్షిస్తామని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. శనివారం ఆయన ఎల్లకొండ శివాలయాన్ని సందర్శించి శివ పార్వతుల కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాలయంలో ఉన్న వందల ఏళ్ల నాటి జైన విగ్రహాల ు పరిశీలించిన అనంతరం ఆయన గ్రామస్థులతో మాట్లాడారు. ఎంతో ప్రాముఖ్యత ఉన్న జైన విగ్రహాలు పూజకు నోచుకోకుండా ఉండిపోవడం బాధాకరమని అన్నారు. గ్రామంలో జైన మతస్థులు లేకపోవడం, ఆ విగ్రహాలకు పూజ విధానాలు జైన్ల పద్ధతిలో ఉంటాయన్నారు. అందువల్ల ఆ విగ్రహాల ప్రాముఖ్యత ను అందరికి తెలిసేలా జైన మతస్థులు ఉన్న చోటికి లేదా హైద్రాబాద్‌కు తరలిస్తే బాగుంటుందని, జైన మతస్థులు ఉండే చోట ఆ విగ్రహాలు ఉంటె వారి పద్ధతి ప్రకారం ప్రక్షాళన చేసి పూజలు నిర్వహిస్తారని తెలిపారు. ఇందుకు గ్రామ పెద్దలు స్పందిస్తూ అతి పురాతన దేవాలయము అయినందున విగ్రహాల ు తరలించరాదని కలెక్టర్‌ను కోరారు.చేవెళ్ళ శాసన సభ్యులు కాలే యాదయ్య మాట్లాడుతూ గ్రామ ప్రజల అభిప్రాయం మేరకు జైన్ విగ్రహాల నిర్వహణకు కృషి చేయాలని కల్లెక్టర్‌ను కోరారు. అనంతరం గ్రామ పరిసరాల్లో ఉన్న పురాతన దేవాలయాన్ని, ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర ఉన్న జైన్ మతస్థుల విగ్రహాల ు పరిశీలించారు.ఈ కార్యక్రమమలో ఎంపీడీఓ అ నురాధ, తహసిల్దార్ బుచ్చయ్య, ఆలయ చైర్మెన్ పటోళ్ళ భరత్ రెడ్డి పాల్గొన్నారు.

## రెడీమిక్స్ వాహనాలకు జరిమానా



మెయిన్‌రోడ్డుపై రెడీమిక్స్ వాహనాలు ఇష్టానుసారంగ కంకర,సిమెంట్ పడేస్తూ వెళ్లటంతో జరిమానా విధించిన మున్సిపల్ అధికారులు,పాల్గొన్న నాయకుల దృశ్యం

**శామీర్‌పేట, అక్టోబరు 25, ప్రభాతవార్త**మూడుచింతలపల్లిలో రెడీమిక్స్ వాహనాలు ఇష్టానుసారంగ నడుపుతూ ప్రధాన రోడ్డుపై వెళుతూ కంకర,సిమెంట్ రోడ్డుపై పడి దీంతో ప్రమాదాలు జరుగుతున్నట్లు గుర్తించి ఆ వాహనానికి రూ.20వేలు జరిమానా విధించినట్లు మూడుచింతలపల్లి మున్సిపల్ అధికారులు తెలిపారు. శనివారం మూడుచింతలపల్లి మెయిన్‌రోడ్డు వద్ద ప్రధాన చౌరస్తా వద్ద సుమారు 20వాహనాలు సిమెంట్,కంకర మిక్స్ లోడ్‌తో వెళుతున్నాయని, రోడ్డుపై కంకర,సిమెంట్‌ను రోడ్డుపై వదలటాన్ని గుర్తించి ఆ వాహనాలకు జరిమాన విధించినట్లు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు మున్సిపల్ శానిటరీ ఇన్స్‌పెక్టర్ మోహన్‌సింగ్, సూపర్‌వైజర్ ప్రవీన్, గ్రామస్థులు వాహనాలు ఆపి రూ.20వేలు జరిమానాలు విధించినట్లు తగు చర్యలు చేపట్టామని తెలిపారు. రోడ్డుపై రెడీమిక్స్ వాహనాల నుంచి కంకర,సిమెంట్ కలిపినవి రోడ్డుపై పడటంతో ప్రమాదాలు జరుగుతున్నట్లు వారు తెలిపారు. ప్రమాదాల నివారణకు వాహనాలకు జరిమానాలు విధించటం జరుగుతుందన్నారు.

## ఆక్రమణలు చేస్తే చట్టపరమైన చర్యలు

మున్సిపాలిటీ చట్టం 2019 ప్రకారం



ఆక్రమణలు తొలగింపును పరిశీలిస్తున్న కమిషనర్ శంకర్‌నాయక్

**ఆమనగల్లు, అక్టోబరు19, ప్రభాతవార్త:** ప్రధాన రోడ్లపై స్థలాల ఆక్రమణలు చేసి ప్రజలకు ఇబ్బందులు కలిగించే ఎంతటి వారిపైనైన మున్సిపాలిటి చట్టం 2019 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మున్సిపాలిటి కమిషనర్ శంకర్‌నాయక్ హెచ్చరించారు. పట్టణాభివృద్ధికి ఆక్రమణలు అవరోధంగా నిలుస్తున్నాయని ఇకపై వాటిని మున్సిపాలిటి ఉపేక్షించే స్థితి ఉండదని ఆయన తెలిపారు. ఆమనగల్లు పట్టణంలోని హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారి నుండి మాడ్గుల రోడ్డుపై ఆర్‌అండ్‌బి శాఖ నూతనంగా డివైడర్ నిర్మిస్తున్నారు. డివైడర్ ఇరుప్రక్కల ఉన్న ఆక్రమణలు తొలగించుకోవాలని రెండురోజుల క్రితం మున్సిపాలిటి ఆదేశించింది. దీంతో శనివారం ఆక్రమణల తొలగింపు చర్యలను కమిషనర్ శంకర్‌నాయక్ పర్యవేక్షించారు. సిబ్బందితో కలిసి ఆక్రమణలు తొలగించారు. డివైడర్ ఏర్పాటుతో వాహనాల రాకపోకలకు ఆక్రమణలు ఇరుకుగా మారి ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుదని, ఇది నిబంధనలకు విరుద్దమని చెప్పారు. స్వచ్ఛంధంగా ప్రజలు పట్టణాభివృద్ధికి తోడ్పాడాలని కోరారు. మున్సిపాలిటి చట్టం ఉల్లంఘించి ఆక్రమణలు చేపడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## నేరాలపై అప్రమత్తంగా ఉండాలి: సిపిఅవినాశ్ మహంతి

**చేవెళ్ల, అకోబర్ 25, ప్రభాతవార్త**

ప్రజల భద్రతే పోలీసుల లక్ష్యమని,ప్రజల ప్రాణాలకు పోలీసులు తమ ప్రాణాలను ఫణంగా పెట్టి ప్రజలను కాపాడుతున్నారని సైబరాబాద్ పోలీస్ కమీషనర్ అవానాష్ మహంతి అన్నారు.శనివారం చేవెళ్ల పోలీస్ స్టేషన్‌ను సైబరాబాద్ పోలీస్ కమీషనర్ అవానాష్ మహంతి సందర్శించారు. చేవెళ్ల మండలంలోని 54 గ్రామాల్లో అమర్చిన చేసిన సిసి కెమారాలను పోలీస్ స్టేషన్‌లో చూసే విధంగా ఏర్పాటు చేసిన సిసి కెమారాల కమాండ్ కంట్రోల్ రూంను ఘనంగా ప్రారింబించారు.ఒకే సారి మండలంలోని ప్రధాన రహదారులను, గ్రామాలల్లో ఎం జరుతుందన్న విషయంను పోలీస్ స్టేషన్‌లో కుర్చుని చూసేందుకు దాతల సహయంతో ఏర్పాటు చేసిన సుమారు 300 స్ర్కీన్‌లను సైబరాబాద్ పోలీస్ కమీషనర్ అవానాష్ మహంతి తిలకించారు.పెట్రోలింగ్,కేసుల చేదన, కోర్టు కేసులు, రౌడీ షీటర్స్‌పై నిఘా, కేసుల ఇన్వెస్టిగేషన్, నేరాల తగ్గింపుకు పోలీసులు తీసుకుంటున్న చర్యలపై ఆరా తీశారు. ఈ సందర్బంగా సైబరాబాద్ పోలీస్ కమీషనర్ అవానాష్ మహంతి మాట్లాడుతూ నగరానికి పరిమితైన సైబర్ నేరాలు ప్రస్తుతం సైబర్ నేరాలు గ్రామాలకు విస్తరించాయని, గ్రామాల్లోని ప్రజలు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు.ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన పెరిగిందని, గత సంవత్సరంతో పోల్చితే ప్రస్తుతం 25 శాతం సైబర్ నేరాలు తగ్గాయన్నారు.

చేవెళ్ల మండలంలోని 54 గ్రామాల్లో ఏర్పాటు చేసిన సిసి కెమారాలు ప్రజల అస్తులని,నేర పరిశోధణ, రోడ్డుప్రమాధాలనివారణకుసిసి కెమారాలు ఎంతోగానో ఉపయోగపడు తాయన్నారు.చేవెళ్ల సిసి కెమారాల కంట్రోల్ రూంలో 551 సిసి కెమారాలు, 12 ఎల్‌ఈడీ స్ర్కీన్‌లను స్థానిక ప్రజల సహకారంతో చేవెళ్ల సిఐ శ్రీధర్ భూపాల్‌ఏర్పాటు చేయించార న్నారు.చేవెళ్ల మండలంలో ఎం జరుగుతందో సిసి కెమారాల కంట్రోల్ రూం నుండి విక్షీస్తామాన్నారు. కెమొరాలపనితీరునుపరిశీలించేందుకు సాంకేతక పరమైన టీంలను ఏర్పాటుచేస్తామని, సిసికెమెరాలను నిరంతరం మరమ్మత్తులు చేయిస్తామన్నారు.

చేవెళ్ల ప్రాంతంలోతరచురోడ్డు ప్రమాదాలు జరుగుతన్నాయని, రోడ్డుప్రమాదాల నివారణకు ప్రత్యేక ప్రణాళికను తయారు చేస్తున్నామన్నారు. చేవెళ్లప్రాంతంలోరిసార్ట్స్, కమర్షియల ప్రాజెక్టుల ుఎన్నోతదితరవి విస్తరించాయని, దీంతో రోడ్డు రద్ది పెరిగిందన్నారు. చేవెళ్ల జాతీయ రహదారి పనులు సాంకేతిక లోపంతో పనులు నిలిచిపోయాయని, దీంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, రోడ్డు ప్రమాదాలుజరుగుకుండాపోలీనుశాఖచర్యలు తీసుకుంటు ఒదన్నారు. ప్రమాదాల నిర్మూళనలో భాగంగా యాక్సిడెంట్ స్పాట్‌లను గుర్తించి,బోల్



చేవెళ్లలో సిసి కెమొరాల కమాండ్ కంట్రోల్ రూంను ప్రారంబీంచిన సైబరాబాద్ పోలీస్ కమీషనర్ అవానాష్ మహంతి

గాడ్స్ రిప్లెక్టెడ్ స్టేట్స్ ఏర్పాటు చేస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో డ్రగ్స్, గంజాయి విక్రయాలపై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేశామన్నారు. చేవెళ్ల ప్రాంతంలో ఫామ్ హౌజ్‌లు ఎక్కువగా ఉన్నాయిన, అనుమతులు లేకుండా ఈవెంట్‌లు ఏర్పాటు చేస్తేచర్యలు తీసుకుంటా మన్నారు. ఫామ్ హౌజ్‌లల్లో గ్రడ్స్ ,గంజాయిలనువిక్రయిస్తే మాత్రం సహించేదిలేదన్నారు .చేవెళ్ల పోలీస్ స్టేషన్ పనీతీరు ఎంతో బాగుందని, చేవెళ్ల సిఐ భూపాల్ శ్రీధర్‌లు నిక్కచ్చిగా విధులు నిర్వహిస్తున్నారని అయన పనితీరును ప్రశంసించారు, చేవెళ్లసిఐభూపాల్‌శ్రీధర్ పనితీరు అభినందనీయ మన్నారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ డిసిసి యోగేష్ గౌతమ్, ఆదనపు డిసిపి కె.శ్రీనివాస్ రావు, చేవెళ్ల ఎసిపి కిషన్, సిఐ భూపాల్‌శ్రీధర్, డిఐ ఉపేందర్,ఎస్‌ఐలు సంతోష్‌రెడ్డి, వనం శిరిష, తేజశ్రీ, బి.శిరిష సిబ్బంది పాల్గోన్నారు.

## గుండ్లపోచంపల్లిలో ఘనంగా సదర్ ఉత్సవాలు

పాల్గొన్న మల్కాజిగిరి ఎంపిఈటల రాజేందర్

**మేడ్చల్, అక్టోబర్ 25. ప్రభాతవార్త :**

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో యాదవ సంఘం ఆధ్వర్యంలో సదరు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. విద్యుత్ తీపాల అలంకరణ మద్య దున్నపోతుల విన్యాసాలు, యువకుల నృత్యాలతో సదరు వేడుక ఉత్సాహంగాకొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌పాల్గొన్నిఉత్సవాలను ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమాట తప్పని మడమ తిప్పని జాతి యాదవ జాతి అని అన్నారు. ప్రకృతిని నమ్ముకుని సమాజానికి మంచి ఆహారాన్ని అందించే యాదవులు శ్రీకృష్ణుడు జన్మించిన వంశమని పేర్కొన్నారు.

దేశంలో కనుమరుగు అవుతున్నహిందుసంస్కృతి సంప్రదాయాలు,పండుగలు రాబోయే తరాలకు అందించడానికి ఇలాంటి వేడుకలుదోహాదం చేస్తాయన్నారు. ఐక్యతకు చాటి చెప్పే ఇలాంటి ఉత్సవాలు అందరూ సంబరంగా జరుపుకోవాలని సూచించారు.





మాజీ సర్పంచ్‌లు, మాజీ కౌన్సిలర్లు, వివిద పార్టీల నేతలు, యాదవ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్‌ను తరిమికొడదాం : ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్

**షాద్‌నగర్, అక్టోబర్ 25, ప్రభాతవార్త :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయమని షాద్‌నగర్ ఎమ్మెల్యే, యూసఫ్ గూడ డివిజన్ ఎన్నికల ఇన్చార్జి "వీర్లపల్లి శంకర్" పిలుపునిచ్చారు. శనివారం యూసుఫ్ గూడా డివిజన్లో కృష్ణానగర్ బూత్ నంబర్ 252, 253, 254లతో పాటుగా ఎర్రగడ్డ రైతు బజార్ లో ముమ్మర ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గనులు కార్మిక ఉపాధి కల్పన శాఖ రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అదేవిధంగా రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర క్రీడ ప్రాధికారిక సంస్థ చైర్మన్ కె శివసేనారెడ్డి తదితరులతో కలిసి తన డివిజన్ లో ప్రచార కార్యక్రమాన్ని భారీ ఎత్తున చేపట్టారు. ఇద్దరు మంత్రులు ఈ ప్రచారానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో కలిసి రావడంతో ప్రచారానికి భారీ స్పందన లభించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుకు ప్రజలు సహకరించాలని ఇందిరమ్మ రాజ్యాన్ని బలపరచాలని కోరారు. బిఆర్ఎస్ గారడీలకు ప్రజలు మరోసారి మోసపోరని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. గత పదివేలు టిఆర్ఎస్ పాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురయ్యారని మరోసారి వారి బారిన పడితే నియోజకవర్గ అభివృద్ధి నాశనం అవుతుందని దీనిని గుర్తించి కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే నియోజకవర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందని అన్నారు. ముఖ్యంగా జూబ్లీహిల్స్ ప్రాంతంలో మహిళలు ఎంతో చైతన్యవంతులై ఉన్నారని తప్పకుండా వారి ఓటు కాంగ్రెస్ పార్టీకి ఉంటుందని అన్నారు. మహిళలు నవీన్ యాదవ్ కు అండగా ఉంటున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత విద్యార్థులు సామాన్య ప్రజలు బడుగు బలహీన వర్గాలు పేదలు అందరూ నవీన్ యాదవ్ అభ్యర్థిత్వాన్ని బలపరుచుతున్నారని నవీన్ యాదవ్ గెలుపు ఏనాడో ఖాయం అయిపోయిందని కేవలం మెజార్టీ గురించి ఎదురు చూడాలని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న



సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ఎంతో ఆకట్టుకుంటున్నాయని ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు ఫ్రీ కరెంటు సబ్సిడీపై సిలిండర్ అదేవిధంగా ప్రధానంగా ఆరు గ్యారెంటీలు రైతులకు రుణమాఫీ రైతు భరోసా లాంటి ముఖ్యమైన పథకాలు ప్రజలకు అండగా నిలుస్తున్నాయని అన్నారు. ఒకవైపు ఆర్థిక లోటు ఉన్నప్పటికీ దానిని ఎంతో నేర్పుగా అధిగమించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో ప్రజలకు నాణ్యమైన పాలన అందిస్తున్నారని వీర్లపల్లి శంకర్ భరోసా ఇచ్చారు. నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అభ్యర్థించారు. మంత్రులు తదితరులతో పాటు ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, నందిగామ మండల పార్టీ అధ్యక్షుడు జంగా నరసింహా యాదవ్ తదితర నాయకులు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నవంబరు 4న మేడ్చల్ జిల్లా స్థాయిలో యువతకు కళలు, కళా ప్రదర్శనలు, ఆటల్లో పోటీలు

..మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా యువజన, క్రీడల అధికారి వై.దామోదర్‌రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 25, ప్రభాతవార్త

యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయటానికి తెలంగాణ ప్రభుత్వం యువజన సంబరాలకు శ్రీకారం చుట్టిందని, చదువుతో పాటు కళలు, కళా ప్రదర్శనలు, ఆటల్లో యువతకు నవంబరు 4న మేడ్చల్ జిల్లా స్థాయిలో కలెక్టరేట్ వద్ద పోటీలు నిర్వహించటం జరుగుతుందని మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా యువజన,క్రీడల అధికారి వై.దామోదర్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆయన ఈ సందర్భంగ మాట్లాడుతూ 15నుంచి 29సంవత్సరాల లోపు వయసు వారు మాత్రమే ఈ పోటీల్లో పాల్గొనటానికి అర్హులని అన్నారు. ఆసక్తి కల్గిన యువతీ, యువకులు నవంబరు 3వ తేదీలోపు కలెక్టరేట్‌లోని జిల్లా యువజన,క్రీడల అధికారి కార్యాలయంలో వ్యక్తిగతంగా లేదా మెయిల్ ద్వారా, వాట్సప్ నెంబరు 7660919518నెంబర్‌లో వివరాలతో కూడిన పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన వారిని రాష్ట్ర స్థాయికి ఎంపిక చేస్తారని, రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన వారిని వచ్చే జనవరి 10నుంచి12వ తేదీ వరకు జాతీయ స్థాయిలో జరిగే పోటీలకు పంపటం జరుగుతుందన్నారు. పోటీల వివరాలను ఆయన వివరించారు. జానపద నృత్య బృందం (లైవ్ మ్యూజిక్) సభ్యుల సంఖ్య 10కి మించరాదన్నారు. జానపద పాటల బృందం, సభ్యుల సంఖ్య 10మందికి మించరాదు అన్నారు. ఈ ప్రదర్శనకు 7నిమిషాలు అని అన్నారు. కవిత్వం (హిందీ,ఇంగ్లీష్,తెలుగు) మొత్తం 90నిమిషాల్లో పూర్తి చేయాలన్నారు. వ్యాసరచన (హిందీ,ఇంగ్లీష్, తెలుగు) ఇందులో 1,000పదాలతో 60నిమిషాల్లో పూర్తి చేయాలని అన్నారు. పెయింటింగ్‌లో ఏ3సైజులో 90నిమిషాల వ్యవధిలో పూర్తి చేయాలని, చిత్రలేఖనానికి సంబంధించిన శీర్షిక 20నుంచి 30పదాలకు మించకూడదన్నారు. పెయింటింగ్ సామాగ్రిని ఎవరికి వారే తెచ్చుకోవాలన్నారు. ఉపన్యాసం (హిందీ,ఇంగ్లీష్) ఎంపిక చేసిన అంశంపై హిందీ లేదా ఇంగ్లీష్ 7నిమిషాలకు మించకుండ మాట్లాడాల్సి ఉంటుందన్నారు.

## దొంగను పట్టుకున్న మేడ్చల్ డీఐ కిరణ్

నిమా స్టైల్లో చేజింగ్

దొంగను పట్టుకున్న మేడ్చల్ డీఐ కిరణ్

**మేడ్చల్, అక్టోబర్ 25, ప్రభాతవార్త :**

మేడ్చల్ పట్టణంలో శుక్రవారం రాత్రి జరిగిన సంఘటన ఒక సినిమా యాక్షన్ సీన్‌ను తలపించింది.రూ.25 లక్షలు మోసం చేసిన కేసులో నిందితుడైన ఖయ్యూం అనే వ్యక్తిని మేడ్చల్ పోలీసులు అచ్చం సినిమా స్టైల్లో చేజింగ్ చేసి పట్టుకున్నారు.

**ఘటన వివరాలు**

మోసం కేసులో నిందితుడైన ఖయ్యూం కొంతకాలంగా పోలీసులను తప్పించుకుని పరారీలో ఉన్నాడు.తాజాగా అతడు మేడ్చల్ రైల్వే స్టేషన్ పరిసరాల్లో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం రావడంతో,డీఐ కిరణ్ తన సిబ్బందితో శుక్రవారం రాత్రి అక్కడికి చేరుకున్నారు.పోలీసులను చూసిన వెంటనే నిందితుడు రైలు పట్టాల మీదుగా పరిగెత్తి పారిపోవడానికి ప్రయత్నించాడు.డీఐకిరణ్ సిబ్బందితోకలిసి వెంట వెంటనే వెంబడించారు.

**రెండు కిలోమీటర్ల చేజింగ్**

ఈ చేజింగ్ రెండు కిలోమీటర్లకు పైగా సాగింది.

రైలు పట్టాలు, పొలాల గుండా పరిగెత్తిన నిందితుడిని చివరికిడీఐ కిరణ్ సిబ్బందితో ధైర్యంగా రెండున్నర కిలోమీటర్ల దూరంలో పట్టుకున్నారు.

నిందితుడు మోసం చేసిన రూ. 25 లక్షల రూపాయల కేసులో ప్రధాన నిందితుడిగా గుర్తించబడ్డాడు.

అనంతరం మేడ్చల్‌లు చట్టపరమైన చర్యలు చేపట్టారు.

**పోలీసుల చాకచక్యానికి ప్రశంసలు**

మేడ్చల్ డీఐ కిరణ్ నాయకత్వంలో సిబ్బంది చూపిన చాకచక్యం, ధైర్యం, వెంటనే స్పందించిన తీరు ప్రశంసనీయమని పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు. మేడ్చల్ ప్రజలు ఈ ఘటననుచూసి పోలీసుల ధైర్యాన్ని ప్రశంసిస్తున్నారు.సినిమాస్టైల్లో కాదు నిజంగా యాక్షన్‌లో పోలీసులు చూపిన సాహసం అద్భుతం అనిస్థానికులు అభినందించారు.

## పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

కొడంగల్,అక్టోబర్ 25ప్రభాతవార్త

మండల పరిధిలోని నీటూర్ స్టేజీ సమీపంలో గల విజయ్ కాటన్ మిల్లులో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని కడా ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి,తెలంగాణా మార్కెటింగ్ జేడీఏ మల్లేశం ప్రారంబించారు.కేంద్రం ప్రారంభంతో పత్తి రైతులకు సౌకర్యవంతమైన,నాణ్యమైన కొనుగోళ్ళు జరుగుతాయని వారు తెలిపారు.ఈ సందర్బంగాఅధికారులుజిల్లాఎంఓ సారంగ పాణీ,డీఏఓరాజరత్నం,ఏడీఏ శంకర్‌రాథోడ్, ఏఓలావణ్య,మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్, పీఏసీఎస్ అధ్యక్షులు కట్కం శివకుమార్‌గుప్త, మార్కెట్ కమిటీ చైర్మేన్ అంబయ్యగౌడ్,ఏఎంసీ సెక్రటరీ దత్తు,మిల్లు యజమానివినోద్‌కుమార్ ,రైతులు పాల్గొన్నారు.





# ప్రైవేటు బస్సుల తనిఖీలు

## -పలు వాహనాలు సీజ్





**హైదరాబాద్, అక్టోబరు 25 ప్రభాతవార్త**

కర్నూలులో కావేరీ ట్రావెల్స్ బస్సు ప్రమాదం నేపథ్యంలో రవాణా శాఖ(ఆర్టీఏ) అధికారులు అప్రమత్తమయ్యారు. నగరంతోపాటు శివార్లలో విస్తృతంగా ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు, వాహనాలను తనిఖీలు చేస్తున్నారు. విజయవాడ హైవే, బెంగళూరు హైవేపై ఆర్టీఏ బృందాలు విస్తృత తనిఖీలు చేపట్టాయి. రాజేంద్రనగర్ పరిధి గగన్‌పహాడ్ వదనద సోదాలు చేశారు. ఏపీ నుంచి వస్తున్న ట్రావెల్స్ బస్సులను తనిఖీ చేశారు. వాహనాల్లోని ఫైర్ సేఫ్టీ, మెడికల్ కిట్లను పరిశీలించారు. డ్రంకన్ డ్రైవ్, బీమా, ఫిట్‌నెస్, పర్మిట్ పత్రాలు, బస్సు లోపల భద్రతను పరిశీలిస్తున్నారు. పర్మిట్ లేకుండా వెళ్తున్న బస్సులపై, నిబంధనలు పాటించని పలు బస్సులపై కేసులు నమోదు చేశారు. అనుమతి లేకుండా నడుపుతున్న ట్రావెల్స్ బస్సులను సీజ్ చేశారు. నిబంధనలు పాటించని 5 ట్రావెల్స్ బస్సులపై కేసులు నమోదు చేశారు. బస్సు అద్దం పగిలినా అలాగే నడుపుతున్న ట్రావెల్స్ బస్సును సీజ్ చేశారు. ఎల్బీనగర్‌లోని చింతలకుంట వద్ద ఆర్టీఏ అధికారులు తనిఖీలు చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన ట్రావెల్స్ బస్సును సీజ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా రోడ్లపై తిరుగుతునన మరో 4 బస్సులపై కేసులు నమోదు చేశారు. మరోవైపు..శుక్రవారం రాత్రి హయత్‌నగర్, ఎల్బీనగర్, కూకట్‌పల్లి ఎం.వి.ఐ శీను బాబు ఆధ్వర్యంలో అధికారులు సుమారు 15కుపైగా ప్రవేట్ బస్సులను విస్తృతంగా తనిఖీ నిర్వహించారు. బస్సులకు సంబంధించి ఎమర్జెన్సీ డోర్లు తెరుచుకోకపోవడం, ఆయా బస్సుల్లో ఫైర్ ఎక్స్టింగ్ యూసర్‌లు పనిచేయకపోవడం, ప్రమాదం జరిగినప్పుడు అద్దాలను పగులగొట్టే పరికరాలు (బ్రేక్ గ్లాస్ హేమర్) లేకపోవడాన్ని గుర్తించారు. ఈ సందర్భంగా నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న వేమూరి కావేరి ట్రావెల్స్‌కు సంబంధించిన బస్సును అధికారులు సీజ్ చేశారు. అలాగే మరో బస్సుకు రవాణా అనుమతులు రద్దు చేశారు. అదేవిధంగా ఆటోలు, క్యాబ్‌ల్లో పోలీసులు తనిఖీలు చేపట్టారు. లైసెన్స్, సరైన పత్రాలు లేని వాహనాలపై కేసులు నమోదు చేశారు. వాహనాలపై ఉన్న చలాన్లను వసూలు చేశారు. చలాన్లను చెల్లిస్తేనే వెళ్లేందుకు అనుమతి ఇస్తున్నారు.కాగా, శుక్రవారం తెల్లవారుజామున కర్నూలు శివారు చిన్నటేకూరు వద్ద కావేరి ట్రావెల్స్ బస్సు కాలి బూడిదైన విషయం తెలిసిందే. బస్సు బైక్‌ను ఢీకొట్టడంతో ఈ ఘోరం జరిగింది. ఈ ప్రమాదంలో 19 మంది సజీవ దహనమయ్యారు. బైక్‌పై వెళ్తున్న వ్యక్తి కూడా దుర్మరణం చెందాడు.

## స్వచ్ఛంద సేవా సంస్థలకు సహాయ సహకారాలు ఎల్లవేళల ఉంటాయి : తలసాని

**సంజీవరెడ్డి నగర్,అక్టోబర్ 25 ప్రభాతవార్త:**

పేద ప్రజల మేలు కోసం చేపట్టే కార్యక్రమాలతో తన సంపూర్ణ సహాయ సహకారాలు ఉంటాయని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మె ల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శనివారం సనత్ నగర్‌లోని ఆదిత్య నగర్ కమ్యూనిటీ హాల్‌లో శ్రీమాతా సేవా సమితి ఆధ్వర్యంలో పలువురికి ఉచితంగా కళ్ళద్దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక మంది పేదరకం కారణంగా ఆర్థిక ఇబ్బందులతో సరైన వైద్యం పొం దలేక పోతున్నారన్నారు. స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్వ హించే ఉచిత వైద్య శిబిరాలతో పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. శ్రీ మాతా సేవి సమితి దాతల సహకా రంతో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి పేద ప్రజలకు అండగా నిలిచారని అభినందించారు. ఈ కార్యక్రమంలో సనత్ నగర్ కార్పొరేటర్ కొలను లక్ష్మి బాల్‌రెడ్డి, సేవా సవమితి అధ్యక్షురాలు కుసుమ విజయ, నాయకులు రాజేశ్ ముదిరాజ్, షాబాద్ శ్రీనివాస్, సమితి సభ్యులు రమాదేవి,శోభ, రాధిక, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కళలు పిల్లల సమగ్ర వ్యక్తిత్వవికాసానికి తోడ్పడుతాయి

**: ప్రముఖ వాగ్గేయకారుడు డా. శ్రీభాష్యం శ్రవణ్‌కుమార్**

**నాంపల్లి, అక్టోబరు 25 ప్రభాతవార్త :** సంగీతం, కళలు, సాంస్కృతిక కార్యకలాపాలు పిల్లల సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి ఎంతగానో తోడ్పడుతాయని ప్రముఖ వాగ్గేయకారుడు డా. శ్రీభాష్యం శ్రవణ్‌కుమార్ అన్నారు. వీటికి వయో పరిమితులు ఉండవని, ఏ వయస్సులకైనా ఒత్తిడిని తగ్గించి మానసిక ప్రశాంతత, మనో ఉల్లాసాన్ని కలుగజేస్తాయని స్పష్టం చేశారు. శ్రీకీర్తనా సంగీత అకాడమీ ఐదవ వార్షికోత్సవ వేడుకలు భారత్ వికాస్ పరిషత్‌లో కన్నులపండువగా జరిగాయి. అకా డమి స్థాపకురాలు, సంగీత గురువు వేదగిరి సుష్మా ఆధ్వర్యం లో విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు వీక్షకులను అబ్బురపరిచి ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రవణ్‌కుమార్, విశిష్ట అతిథులు సాధన నరసింహాచార్య, గురువు సుష్మా తదితరులతో కలిసి నేటి సాంస్కృతిక ప్రదర్శనల్లో పాల్గొన్న కళాకారులను సన్మానించి జ్ఞాపికలు ప్రదానంచేసి శుభాశీస్సులు అందజేశారు.

# కండల కోసం స్టెరాయిడ్స్..!

- ఆరోగ్యం పణంగా పెడుతున్న యువత
- మెఫన్ టెర్మైన్ సల్ఫేట్ ఇంజెక్షన్ వినియోగం
- జిమ్‌కు వెళ్లే వారిలోనే అత్యధికంగా వాడకం



**హైదరాబాద్, అక్టోబరు 25,ప్రభాతవార్త:**

కండల కోసం యువతరం పక్కదారులు పడుతోందా..? సిక్స్ ప్యాక్‌కోసం జిమ్‌లు ప్రాణాలే బలిపెడుతున్నాయా ? అసలు జిమ్‌ల పేరుతో జరుగుతున్న అక్రమ ఇంజక్షన్ల దందా ఏమిటీ ? ఇలా ఎన్నో ప్రశ్నలు ..సందేహాలు ఈసమయంలోనే జిమ్‌ల మాటున జరుగుతున్న దారుణాలను తెరపైకి తెచ్చారు డ్రగ్స్ కంట్రోల్ విభాగం అధికారులు. యువతరానికి సిక్స్ ప్యాక్ ఓ క్రేజ్ ,కండల వీరుడు సల్మాన్‌ఖాన్‌లా కనిపించాలనే తాపత్రయం దీంతో ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా ప్రాణాలను ఫణంగా పెట్టి ఈ మెఫెంటెర్మైన్ ..ఇంజక్షన్లు తీసుకుంటాన్నారు. నగరంలో భారీగా పట్టుబడ్డ డ్రగ్స్ కండల వీరుల వెనక అసలు వాస్తవాలను నగ్నంగా బయటపెడుతన్నాయి. జిమ్‌కు వచ్చే వారికి ఎడాపెడా ప్రమాదకర మెఫెంటెర్మైన్ సల్ఫేట్ ఇంజక్షన్లను వాడి ప్రాణాలకే ముప్పు తెస్తున్నారు. తాజాగా శుక్రవారం హైదరాబాద్ వ్యాప్తంగా ఉన్న జిమ్ లలో డ్రగ్ కంట్రోల్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. కండలు పెరుగుతాయంటూ యువతకు ప్రాణాంతక ఇంజెక్షన్లు జిమ్ నిర్వాహకులు ఇస్తున్నట్లు గుర్తించారు. ఇటీవల ఓ జిమ్ లో మెఫెంటర్మిన్ అనే ఇంజెక్షన్లు పట్టుబడ్డాయి దీంతో మిగతా జిమ్‌లపైనా ఫోకస్ చేశారు.

### ఇంజెక్షన్ల వల్ల ప్రాణాలకు ముప్పు..

జిమ్ చేస్తూనే కుప్పకూలిపోతున్న యువతరం దృశ్యాలు యావత్ సమాజాన్ని కలవర పెడుతున్నాయి. జిమ్‌కి వెళ్ళి భారీ కసరత్తులు చేసే వాళ్లు అత్యంత ఆరోగ్యంగా ఉండాల్సింది పోయి ..ఎందకిలా టపాటపా రాలిపోతున్నారు. ఇదే ప్రశ్న ఇటీవల అందర్ని హడలెత్తిస్తోంది. ఆరోగ్యం కోసం జిమ్‌కి వెళితే ఫర్వాలేదు. కానీ కండల వీరులుగా మారాలనుకునే వారు త్వరగా కండలు పెరిగేందుకు మెఫెంటెర్మైంన్ సల్ఫేట్ ఇంజెక్షన్లు వాడుతున్నారు. అయితే ఈఇంజెక్షన్లు వాడితే ప్రాణాలకే ముప్పుఅంటున్నారు నిపుణులు. కొన్ని శస్త్రచికిత్సల్లో వాడే ఈ ఇంజెక్షన్లను కండలు పెంచేందుకు విపరీతంగా వినియోగిస్తున్నట్లు గుర్తించారు. యాంటీ హైపోటెన్సివ్ కేటగిరీలోకి వచ్చే ఈఇంజక్షన్లను బిపి చికిత్స కోసం వినియోగిస్తారు. అంతేకాదు ఆపరేషన్ల సమయంలో హార్ట్‌బీట్‌ని కంట్రోల్ చేసేందుకు ఉపయోగిస్తారు. కానీ ఇవే ఇంజక్షన్లను కండలపెంపకానికి ఉపయోగించి జనం ప్రాణాలను తీసేస్తున్నారు. మెఫెంటెర్మైంన్ ఇంజెక్షన్ల ధర సాధారంగా రూ.300 లోపు ఉంటుంది. కానీ ఇదేఇంజక్షన్ జిమ్‌లలో 1000 వరకు అమ్మి లక్షల్లో డబ్బు దండుకుంటున్నారు. డాక్టర్ ప్రిస్క్రిప్షన్‌తో అమ్మాల్సిన ఈఇంజెక్షన్లు మందుల షాపుల్లో యథేచ్ఛగా అమ్ముతుండటంతో కూడా ఈడ్రగ్స్ దందాకి ఉపయోగపడుతున్నాయి. అంతేకాదు ..ఇతర రాష్ట్రాల నుంచి కూడా ఈడ్రగ్స్ ని రాష్ట్రంలోకి దిగుమతి చేసుకుంటున్నారంటే కండల మోసం ఎంత భయానకంగా మారిందో అర్థం చేసుకోవచ్చు.

# నగరంలో దంచికొట్టిన వర్షం..

## -పలుప్రాంతాల్లో రోడ్లపై నిలిచిన నీరు- ట్రాఫిక్‌జామ్..వాహనదారులకు ఇబ్బందులు





**హైదరాబాద్, అక్టోటబరు 25,ప్రభాతవార్త:**

భాగ్యనగరంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. శనివారం ఉదయం నుంచి ఎండగా ఉన్నప్పటికీ అంతలోనే ఆకాశం మేఘావృతం అయ్యింది. ఉన్నట్టుండి వర్షం కురిసింది. నగరంలోని పలు ప్రాంతాల్లో దంచికొట్టింది. దీంతో రోడ్లపై ఎక్కడికక్కడ వర్షపు నీరు నిలిచిపోయింది. మాదాపూర్, హైటెక్ సిటీ, గచ్చిబౌలి, కొండాపూర్, రాయదుర్గం, హఫీజ్‌పేట్‌లో భారీ వర్షం పడింది. మియాపూర్, చందానగర్, బీహెచ్‌ఈఎల్, మదినగూడ, నిజాంపేట్, బాచుపల్లి, దుండిగల్, మల్లంపేట ప్రాంతాల్లో పెద్ద ఎత్తున వర్షం కురిసింది. అలాగే జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఖైరతాబాద్, పంజాగుట్ట, సోమాజిగూడ, నాంపల్లి, మాసబ్ ట్యాంక్, మెహదీపట్నం, టోలిచౌకిలోనూ కుండపోతగా వర్షం కురుస్తోంది. కూకట్‌పల్లి,మూసాపేట్, సనత్ నగర్, ఎర్రగడ్డ, ఎస్‌ఆ ర్ నగర్‌లో కూడా ఎడతెరపి లేకుండా వర్షం పడింది. ఈదురుగాలుల తీవ్రతకు పలు ప్రాంతా ల్లో చెట్లు విరిగిపడ్డాయి.

మరోవైపు వర్షపు నీటితో రోడ్లన్నీ చెరువులను తలపిస్తున్న పరిస్థితి నెలకొంది. ఎస్ ఆర్ నగర్, అమీర్‌పేట్ మార్గంలో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది.

భారీ వర్షం కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.

# బిసి అభ్యర్థిపై కెసిఆర్ చేసిన వ్యాఖ్యలు తక్షణమే ఉపసంహరించుకోవాలి

## -బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్

**ముషీరాబాద్, అక్టోబర్ 25, ప్రభాతవార్త:**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ తరఫున బరిలో ఉన్న బీసీ అభ్యర్థి నవీన్‌యాదవ్‌పై బీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను తక్షణమే ఉపసంహరించుకోవాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో వివిధ బీసీ సంఘాల నేతలతో కలసి ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంతో విద్యా వంతుడు, సామాజిక సేవకుడు అయిన నవీన్‌యాదవ్‌ను రౌడీ షీటర్ అంటూ కేసీఆర్ వ్యాఖ్యానించటం ఆయన అహంకారానికి నిదర్శనమని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీలు అగ్రవర్ణాల అభ్యర్థులకు టిక్కెట్లు ఇస్తే కాంగ్రెస్ పార్టీ ఒక బీసీ అభ్యర్థికి టిక్కెట్ ఇచ్చిందని, జూబ్లీహిల్స్‌లో గెలిచేది బీసీ అభ్యర్థే కాబట్టి, బీసీ అభ్యర్థి విజయాన్ని తట్టుకోలేక కేసీఆర్ ఇటువంటి వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు కేవలం నవీన్ యాదవ్ మీద మాత్రమే కాదని, ఇది యావత్ బీసీ సమాజాన్ని అవమానపరిచే వ్యాఖ్యలని మండిపడ్డారు.

బీసీలను మోసం చేయటంలో బీఆర్ఎస్‌కు సాటి ఎవరూ లేరని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ వాళ్లే నిజమైన రౌడీలని, బీసీ బిడ్డను పట్టుకుని రౌడీ అంటే ఊరుకోబోమని హెచ్చరించారు. శ్రీశైలం యాదవ్ కొడుకు నవీన్‌యాదవ్ అని, వారు ప్రజల కోసం పోరాడిన వారే తప్ప వారు ఎలాంటి నేరాలు చేయలేదని స్పష్టం చేశారు. బీసీలపై కేసీఆర్ వాడిన బలుపు మాటలకు ఓటు అనే ఆయుధంతో పోటు పొడవాలని, రాజకీయంగా కేసీఆర్‌ను బొంద పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్‌చారి, బీసీ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు కే.పి.మురళీకృష్ణ, అఖిల భారత విశ్వబ్రాహ్మణ మహాసభ అధ్యక్షులు జగన్నాధం, తెలంగాణ గంగపుత్ర సంఘం నేత దీది మల్లయ్య, ప్రొఫెసర్ భాగయ్య, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్‌ముదిరాజ్, బీసీ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బి.మనిమంజరి, మహిళా నేత సమతాయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కొండపూర్‌లో రూ.86 కోట్ల విలువైన భూమిని కాపాడిన హైడ్రా

**హైదరాబాద్, అక్టోబర్ 25, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కొండపూర్లో మరో పెద్ద భూకబ్జాను హైడ్రా అడ్డుకుంది. దాదాపు రూ. 86 కోట్ల విలువైన భూమిని కాపాడింది. శుక్రవారం రాఘవేంద్ర కాలనీలో 2000 గజాల పార్కు స్థలాన్ని కాపాడిన హైడ్రా, ఆ దగ్గరలోనే ప్రజావసరాలకు ఉద్దేశించిన 4300 గజాల స్థలాన్ని శనివారం కాపాడింది. కొండపూర్, రాజరాజేశ్వరి నగరంలోని ఉస్మానియా యూనివర్సిటీ టీచర్స్ వెల్ఫేర్ సొసైటీలో 4300 గజాల స్థలానికి కబ్జాల చెర నుంచి విముక్తి హైడ్రా విముక్తి కల్పించింది. 1978 లో వేసిన గ్రామ పంచాయతీ లేఅవుట్‌లో మొత్తం 350 ప్లాట్లు ఉన్నాయి. ఇక్కడ పాఠశాల భవనంతో పాటు ఇతర ప్రజావసరాల కోసం 4300 గజాల స్థలాన్ని అప్పట్లో లేఅవుట్ చేసిన చింతల పోచయ్య, ఆయన కుటుంబ సభ్యులు చూపించారు. అదే స్థలాన్ని లేఔట్ వేసిన పోచయ్య తో పాటు ఆయన కుటుంబ సభ్యుడు చింతల రాజు 3 భాగాలుగా విడదీసి లావాదేవీలు నిర్వహించడంలో కొళ్ల మాధవ రెడ్డి హస్తం ఉందని తప్పుడు డాక్యుమెంట్లతో అమ్మకాలు చేశారంటూ వాపోయారు. కొళ్ల మాధవరెడ్డి కుమారుడు ఒక భాగాన్ని కొనగా.. చింతల పోచయ్య, చింతల రాజు పేరిట మీద రెండు భాగాలు ఉన్నట్టు డాక్యుమెంట్లు సృష్టించారు. ఈ మూడు భాగాల్లో కొళ్ల మాధవరెడ్డి డెవలప్‌మెంట్ అగ్రిమెంట్ కుదుర్చుకుని దందా నడుపుతున్నారు.ఇదే విషయాన్ని కాలనీ ప్రతినిధులు బిబీలీదికి గతంలో ఫిర్యాదులు చేశారు. ఎలాంటి చర్యలు తీసుకేదని వాపోయారు. దీంతో హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేసారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశాల మేరకు సంబంధిత అధికారులతో హైడ్రా క్షేత్రస్థాయిలో పరిశీలించింది. ఆక్రమణలు నిజమే అని నిర్ధారించుకున్నాక శనివారం అక్కడ ఆక్రమణలను తొలగించింది. 4300 గజాల స్థలం చుట్టూ ఫెన్సింగ్ వేసి హైడ్రా బోర్డులను ఏర్పాటు చేసింది. అలాగే అక్కడ భూమిని అమ్మిన పోచయ్య, రాజుతో పాటు స్థలాన్ని కొన్న కొళ్ల మాధవరెడ్డి తో పాటు అతని కుమారుడిపైన గచ్చిబౌలి పోలీస్ స్టేషన్లో క్రిమినల్ కేసులను నమోదు చేశారు.

# ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం పేపర్లకే పరిమితమైంది

## - బిజెపి ఎమ్మెల్యే పాయల శంకర్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాయల శంకర్, చిత్రంలో సంగప్ప, తాడూరి తదితరులు ఉన్నారు.

**జూబ్లీహిల్స్, అక్టోబరు 25, ప్రభాతవార్త:**

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం పేపర్లకే పరిమితమైందని, ప్రభుత్వం తరుపు నుండి ఎలాంటి చర్యలు లేవని బీజేపీ ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు. కాళేశ్వరం విషయంలోనూ ప్రభుత్వ వైఖరి ఇందుకు తీసిపోని విధంగా ఉందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ లోపాయికారి ఒప్పందంతో ముందుకు సాగుతున్నాయనడానికి ఇవే నిదర్శనమన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల నేపథ్యంలో బీజేపీ పార్టీ ప్రచారానికి విచ్చేసిన ఆయన మీడియాతో మాట్లాడారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మోసాలు, రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో దోపిడీలు జరిగాయన్నారు. నిజాయితీకి, విలువలతో కూడిన బీజేపీకి పట్టం కట్టాలని ఆయన కోరారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం అంటే చాలా మందికి అపోహలున్నాయని, కాని ఇక్కడ సమస్యలు అనేకం ఉన్నాయన్నారు. ఇక్కడి ప్రజలు బాగుపడాలన్నా, సమస్యలు తీరాలన్నా బీజేపీ ద్వారానే సాధ్యమవన్నారు. బీఆర్ఎస్‌లో మున్సిపల్ శాఖ మంత్రిగా కేటీఆర్, కాంగ్రెస్ పాలనలో సీఎం వద్ద మున్సిపల్ శాఖ ఉన్నా జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ఈ నెల 28న జాతీయ, రాష్ట్ర స్థాయి నాయకులంతా కలిసి దాదాపు 60 కేంద్రాలలో జాతీయ, రాష్ట్ర నాయకులు, కార్యకర్తలు అంతా కలిసి ప్రతి ఇంటికి వెళ్లి ఓటరును ఓటు అభ్యర్థిస్తామని అన్నారు. నవంబరు 9 వరకు ఆయా నాయకులు, కార్యకర్తలు ఇక్కడే ఉండి ప్రచారంలో పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో బీజేపీ నేతలు సంగప్ప, తాడూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జూపార్కులోని జంతువులను దత్తత తీసుకున్న బ్లూ యండర్ కంపెనీ



జూపార్క్స్ డైరెక్టర్ డాక్టర్.సునీల్ ఎస్.హీరామత్‌కు చెక్కును అందజేస్తున్న బ్లూ యండర్ కంపెనీ ప్రతినిధులు

**చార్మినార్,అక్టోబరు 25 ప్రభాతవార్త :** హైదరాబాద్ పాతబస్తీ బహదూర్‌పుర శివారులో ఉన్న నెహ్రూ జూలాజికల్ పార్కుకు చెందిన రెండు సింహాలు,రెండు పులులు,ఒక చిరుత పులి,ఒక కోతిని ఏడు నెలలు పాటు బ్లూ యండర్ కంపెనీ దత్తత తీసుకుంది.బ్లూ యండర్ కంపెనీ ప్రతినిధులు శనివారం జూపార్కును సందర్శించారు.జూపార్కులో జరిగిన కార్యక్రమంలో రెండు సింహాలు,రెండు పులులు,ఒక చిరుత పులి,ఒక కోతితో పాటు ఇతర జంతవులకు ఏడు నెలల ఆహారం కోసం 14 లక్షల యాభై వేల రూపాయల చెక్కును జూ పార్క్స్ డైరెక్టర్ డాక్టర్. సునీల్ ఎస్.హీరామత్,జూపార్కు క్యూరేటర్ జె.వసంతకు బ్లూ యండర్ కంపెనీ ప్రతినిధులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## ముఖం చూసి మోసపోవద్దు : సిపి సజ్జనార్



**హైదరాబాద్, అక్టోబరు 25 ప్రభాతవార్త**

సైబర్ నేరాల పట్ల మరోసారి ప్రజలను హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ అప్రమత్తం చేశారు. ముఖం చూసి మోసపోవద్దు.. జాగ్రత్త అని సీపీ హెచ్చరించారు. వాట్సాప్‌లో డీపీగా తన ఫోటోను పెట్టుకుని తెలిసిన వాళ్లకు సందేశాలు పంపిస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని సీపీ పేర్కొన్నారు.ఇవి నకిలీ ఖాతాలు. పూర్తిగా మోసపూరితమైనవి అని తెలిపారు. ఇలాంటి సందేశాలకు స్పందించకండి. ఆ నంబర్లను వెంటనే బ్లాక్ చేసి రిపోర్ట్ చేయండి అని సజ్జనార్ సూచించారు.సైబర్ నేరగాళ్లకు మీ వ్యక్తిగత వివరాలను అసలే ఇవ్వొద్దు. డబ్బులు అడిగితే పంపించొద్దు. సైబర్ మోసగాళ్లకు మీ జాగ్రత్తే అడ్డుకట్టనే విషయం మరచిపోవద్దు. నకిలీ వాట్సాప్ ఖాతాలు మీ దృష్టికి వస్తే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 కు కాల్ చేసి సమాచారం ఇవ్వండి. అలాగే జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్ లో ఫిర్యాదు చేయండి అని హైదరాబాద్ సీపీ సజ్జనార్ సూచించారు.

## భక్తిశ్రద్ధలతో నాగుల చవితి



రామారావునగర్‌లో నాగుల చవితి సందర్భంగా పూజలు నిర్వహిస్తున్న స్థానికులు.

**యూసుఫ్‌గూడ, అక్టోబర్ 25, ప్రభాతవార్త :**

నాగుల చవితిని పుర స్కరించుకుని శనివా రం ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో మహిళలు భక్తులు వి రామారావు నగర్‌లోని శ్రీ విఘ్నేశ్వర శివపార్వ తులు ప్రసన్నాంజనేయ నవగ్రహ నాగదేవత దేవాలయంలో పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ అధ్యక్షు లు పి శుభాష్‌రెడ్డి, చైర్మన్ పి. శివయ్య, ప్రధాన కార్యదర్శి బి యాదగిరి, కోశా దికారి కె బాలయ్య, ఉపాధ్యక్షులు బి.సాంబశివ, అడ్వైజర్‌లు నాగుల సత్యం, ఎన్.నరిసింహ, సతీష్‌రెడ్డి, కాలనీ అధ్యక్షులు ఎస్‌రాజు చారి, చైర్మన్ ఆవుల సంజీవ, ప్రధాన కార్యదర్శి యశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.


వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I belong to H.No.2-95/1 Penjarla village, Kothur mandal. Ranga reddy district. (509228) According to my Adhar card and pan card record. It is (new name) SHAIK HAZODDIN. S/o SHAIK MYNUDDIN here by declare That I have changed my name as (old name) SHAK HAJODHIN S/o SHAIK MYNUDDIN. therefore please declare that the person named in both the records isthe same. I will be responsible for any consequences arising from this affidavit.

★ I belong to Penjarla village, Kothur mandal, Ranga reddy district. According to my Aadhar card and 10th class marks memo record, it is SHAIK ARBAZ S/o. SHAIK HAZODDIN. But in the passport, it is wrongly recorded as SHAIK ARBAAZ S/o. HAJODHIN SHAIK. Therefore, please declare that the person named in both the records isthe same. I will be responsible for any consequences arising from this affidavit.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించదమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## భవన్స్ ఆత్మకూరి రామారావు పాఠశాలలో 'ఉడాన్' వేడుకలు



ఉడాన్ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

**జూబ్లీహిల్స్, అక్టోబరు 25, ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ లోని భారతీయ విద్యాభవన్స్ పబ్లిక్ స్కూల్ ఆత్మకూరి రామారావు పాఠశాలలో శనివారం ఉడాన్ వేడుకలను నిర్వహించారు. లివ్ ఇన్ హార్మోనీ, రూల్ ఆఫ్ ది జంగిల్ పేరుతో ఈ వేడుకలను నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థుల సంస్కృతిక ప్రదర్శనల విశేషంగా ఆకట్టుకున్నాయి. తొండి గణపతి పాట, జంగిల్ జంగిల్ పతా చలా హై అంటూ నృత్యాలు చేసి చిన్నారులు ఆకట్టుకున్నారు. స్నేహం, ఐక్యతలను వివిధ పద్ధతుల ద్వారా విద్యార్థులు ఇక్కడ ప్రదర్శించారు. జంతువుల ఆత్మకథ, స్నేహమే జీవితం, అవని-ది టైగర్ పేరుతో మూడు భాషల్లో రూపకల్పన చేసిన కార్యక్రమం ఆహుతులను ఆకట్టుకుంది. నెమలి నృత్యం, గిరిజన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థుల్లో దాగి ఉండే సృజనాత్మకతను, కళలన బయటకు తీసేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసినట్లు పాఠశాల ప్రిన్సిపల్ శ్రీలతా నాయర్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీ రాంమోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## వాకర్స్ పాండేషన్ ట్రస్ట్ ఇంటర్నేషనల్ సేవలు ఎంతో గొప్పవి

### వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లింగా ప్రకాష్



విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి ఎం.అశోక్ ను సత్కరిస్తున్న వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లింగా ప్రకాష్, రామలింగేశ్వర రావు, నిరంజన్ రెడ్డి తదితరులు

**చిక్కడపల్లి అక్టోబర్ 25 ప్రభాతవార్త:** వాకర్స్ పాండేషన్ ట్రస్ట్ ఇంటర్నేషనల్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా విపత్తు సమయాలలో విరాళాలిచ్చి ఆదుకుంటున్న వారిని గుర్తించి గౌరవించడం మంచి సంప్రదాయమని వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లింగా ప్రకాష్ అన్నారు. శనివారం బాగ్ లింగంపల్లి సుందరయ్య పార్క్ లో వాకర్స్ ఇంటర్నేషనల్ మహాత్మా గాంధీ ఫెలోషిప్ సభ్యత్వం కింద రూ. 10 వేలు చెల్లించి సభ్యత్వం తీసుకుని, సేవా సభ్యులుగా కొనసాగుతున్న విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి ఎం.అశోక్ సత్కరించి అభినందించే కార్యక్రమ రామలింగేశ్వర రావు ఆధ్వర్యంలో జరిగింది. ట్రస్ట్ కార్యవర్గ సభ్యుల సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ అఫ్ హైదరాబాద్ సెంట్రల్ అధ్యక్షుడు పివి.నిరంజన్ రెడ్డి, డిస్ట్రిక్ట్ గవర్నర్ లింగా ప్రకాశం, చీఫ్ అడ్వైసర్, పిఆర్ఓ రామలింగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ వార్షిక నివేదిక అందజేత



వాకర్స్ క్లబ్ అఫ్ హైదరాబాద్ సెంట్రల్ వార్షిక నివేదికను గవర్నర్ లింగా ప్రకాష్‌కు అందజేస్తున్న క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పివి.నిరంజన్ రెడ్డి, ఎస్.మనోహర్ రెడ్డి

**చిక్కడపల్లి అక్టోబర్ 25 ప్రభాతవార్త:** వాకర్స్ క్లబ్ అఫ్ హైదరాబాద్ సెంట్రల్ నిర్వహించిన కార్యక్రమాలకు సంబంధించిన నివేదికను అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పివి.నిరంజన్ రెడ్డి, ఎస్.మనోహర్ రెడ్డి వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ లింగా ప్రకాష్ కు అందించారు. శనివారం బాగ్ లింగంపల్లి సుందరయ్య పార్క్ లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో నివేదికను అందించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ సంవత్సర కాలంగా తమకు కార్యక్రమాల నిర్వహణకు సంపూర్ణ సహకారాన్ని అందించిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా వైస్ ప్రెసిండెంట్ ఎస్.మురళి కృష్ణ, పూర్వ ఏరియా వైస్ ప్రెసిడెంట్ సంపత్ రెడ్డి, దామోదర్ రెడ్డి, గందాధర్, శైలజ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్మెంట్ ఉద్యోగులకు బెనిఫిట్స్ చెల్లించాలి

### -11న పెన్షనర్ల జెఎసి ధర్నా



సెక్రటేరియట్ వద్ద మాట్లాడుతున్న చైర్మన్ లక్ష్మయ్య,సత్యనారాయణ తదితరులు

**హైదరాబాద్, అక్టోబరు 25,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్ల సమస్యలు పరిష్కరించకుంటే నవంబర్ 11న ధర్నా నిర్వహిస్తామని తెలంగాణ ప్రభుత్వ పెన్షన్‌దారుల జెఏసీ ప్రకటించింది. ఈమేరకు శుక్రవారం సెక్రటేరియట్ వద్ద చైర్మన్ కె.లక్ష్మయ్య మీడియాతో మాట్లాడుతూ ఏప్రిల్ 2024 నుండి పదవీ విరమణ చేసిన పెన్షనర్లకు వారికి రావలసిన పెన్షనరీ బెనిఫిట్స్ సకాలంలో రాక అప్పు లు కట్టలేక, పిల్లల పెళ్ళిళ్ళు, చదువులు అగిపోయి అవమాన భారంతో కొందరు ఆత్మహత్యలు చేసుకుంటుండగా మరికొందరు వృద్ధాప్యంలో అనేక రకాల రుగ్మతలతో ఇబ్బందిపడుతున్నారన్నారు. ఇవన్నింటికి ప్రభుత్వం సకాలంలో పెన్షనరీ బెనిఫిట్స్ 20 నెలలుగా చెల్లించకపోవటమే కారణమని ఇవి ప్రభుత్వ హత్యలని భావిస్తున్నామన్నారు. కావున ప్రభుత్వం ప్రభుత్వం స్పందించి పదవీ విరమణ చేసిన పెన్షనర్లందరికి వారికి రావలసిన పెన్షనరీ బెనిఫిట్స్ (జి.పి.యఫ్, జి.ఎల్.ఐ., గ్రాట్యుటీ, కమ్యుటేషన్ మరియు లీవ్ ఎస్ క్యాష్మెంట్ మొదలగునవి నవంబర్ 10లోగా చెల్లించాలని లేనిపక్షంలో నవంబర్11న ఇందిరాపార్కు వద్ద బాధిత పెన్షనర్ల కుటుంబ సభ్యులతో కలిసి "ధర్నా" నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈసమావేశంలో సెక్రటరీ జనరల్ తులసి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

**జంటనగరాల బాలబాలికలకు వివిధ అంశాలపై ప్రతిభాపాటవ పోటీలు**

**చిక్కడపల్లి, అక్టోబరు 25 ప్రభాతవార్త:** బాలానందంట్రస్ట్ ఆధ్వర్యంలో 86 వార్షికోత్సవం సందర్భంగా నవంబరు 9వ తేదీ నుంచి జంటనగరాల బాలబాలికలకు వివిధ అంశాలపై ప్రతిభాపాటవ పోటలు నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ వివరించింది. నారాయణగూడలోని ట్రస్ట్ ఆవరణలో జరిగే ఈ కార్యక్రమాలకు సంబంధించి ఇతర వివరాలకు 8121023248 ద్వారా ఇతర వివరాలు పొందవచ్చన్నారు. నర్సరీ నుంచి 9వ తరగతి చదువుతున్న బాలబాలికలు ఈ పోటీలలో పాల్గొనడానికి అర్హులు అని అన్నారు. నర్సరీ రైమ్స్(తెలుగు), నీతిపద్యాలు, భక్తిగీతాలు, లలిత గీతాలు, సినిమా పాటలు, కర్ణాటక సంగీతం, రామదాసు కీర్తనలు, అన్నమాచార్య కీర్తనలు, చిత్రలేఖనం, కూచిపూడి, భరతనాట్యం, భక్తిగీతాలు తదితర అంశాలలో పోటీలుంటాయన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి త్వరలో జరగబోయే వార్షికోత్సవం సందర్భంగా బహుమతులు అందజేస్తారు.

## ఆత్మీయతకు అనుబంధానికి ప్రతీక భారతీయ సంస్కృతి : సిరికొండ మధుసూదనాచారి

**రవీంద్రభారతి, అక్టోబరు 25 ప్రభాతవార్త :** భారతీయ సంస్కృతి అంటే ఆత్మీయతకు, అనుబంధానికి ప్రతిరూపమైన సంప్రదాయమన్న తెలంగాణ తొలి శాసనసభ సభాపతి, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి, సమాజంలో మారుతున్న స్థితిగతులనే కాకుండా సదాచారాలను సత్ సంప్రదాయాలు, భారతీయ సంస్కృతి, ఆచార వ్యవహారాలు, మన కళలు, కట్టు బొట్టులను ముందుకు తీసుకువెళ్లాల్సిన బాధ్యత ప్రభుత్వం, సాంస్కృతిక సంస్థలతోపాటు మనందరిపైనా ఉందని అన్నారు. ప్రముఖ సాంస్కృతిక, సామాజిక స్వచ్ఛంద సేవాసంస్థ ఉజ్వల ఆధ్వర్యంలో సంస్థ 8వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ఆల్ఇండియా కల్చరల్ అండ్ డాన్స్ ఫెస్ట్ శోభాయమానంగా నిర్వహించారు. సంస్థ అధ్యక్షురాలు ఎం.లక్ష్మి నేతృత్వంలో సీనియర్ పాత్రికేయుడు ఎన్.సత్యనారాయణ యాదవ్ (సతీష్) పర్యవేక్షణలో సరస్వతి ఉపాసకుడు దైవజ్ఞశర్మ సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిరికొండ మధుసూదనాచారి విశిష్ట అతిథులు



సేవాభారతి పురస్కారాలందజేస్తున్న మధుసూదనాచారి, దైవజ్ఞశర్మ, ఎం.లక్ష్మి, సతీష్, పిఎంకె.గాంధీ తదితర అతిథులు

డా. శివనరసింహన్‌స్వామి, అనిల్‌యాదవ్, టి.సామ్యూల్, బి.సత్యనారాయణ, బ్రహ్మశ్రీ ప్రదీప్‌కుమార్ తంత్రి తదితరులతో కలిసి ఉభయ తెలుగురాష్ట్రాల్లో వివిధరంగాల్లో విశిష్ట సేవలందిస్తున్న 10మంది ప్రముఖులను, ఆరుగురు సుప్రసిద్ధ సంగీత నాట్య గురువులను సత్కరించి సేవాభారతి పురస్కారాలను ప్రదానం చేసి సమాజానికి వారి సేవలను ప్రశంసించారు. సభకుముందు యువకళాకారుల శాస్త్రీయ, సంప్రదాయ నృత్యాలు ఆహుతులను అబ్బురపరిచాయి.

# రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రాజీనామా చేయాలి

### ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్

**ముషీరాబాద్, అక్టోబర్ 25, ప్రభాతవార్త:** కర్నూల్ వద్ద జరిగిన ఘోర బస్సు ప్రమాదానికి బాధ్యత వహిస్తూ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తన పదవికి రాజీనామా చేయాలని ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ డిమాండ్ చేశారు. శనివారం రాత్రి ట్యాంక్‌బండ్‌పైనున్న అంబేద్కర్ విగ్రహం వద్ద మృతులకు కొవ్వొత్తులతో ఆప్ శ్రేణులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ ట్రావెల్ మాఫియాను ప్రోత్సహిస్తున్నది ప్రభుత్వమేనని ధ్వజమెత్తారు. ప్రైవేట్ ట్రావెల్ బస్సు సర్వీసులను నిషేధించాలని డిమాండ్ చేశారు. లంచాలకు అలవాటుపడి, హైదరాబాద్ నుండి బయలుదేరే ట్రావెల్స్ బస్సుల భద్రతా ప్రమాణాల అమలుపై పర్యవేక్షణ లేకపోవటం ప్రభుత్వ వైఫల్యమేనని అన్నారు. కర్నూల్ ప్రమాదానికి కారణమైన వారితో పాటు వేమూరి కావేరి ట్రావెల్స్ యాజమాన్యంపై



బస్సు ప్రమాద మృతులకు కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న డాక్టర్ దిడ్డి సుధాకర్ తదితరులు

కఠిన చర్యలు తీసుకోవాలని, మృతి చెందిన కుటుంబాలకు కోటి రూపాయల నష్ట పరిహారం ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆప్ రాష్ట్ర నాయకులు బుర్ర రాముగౌడ్, విజయ్ ముల్లంగి, హేమ జిల్లోజు, జావీద్ షరీఫ్, దర్శనం రమేస్, రమ్యగౌడ్, రాకేష్ సింగ్, అలీ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లు,ఫుట్‌ఫాత్‌లు ఆక్రమిస్తే కఠిన చర్యలు

### -నార్త్‌జోన్ ట్రాఫిక్ 1 ఎసిపి శంకరరాజు




భగవంతాపూర్ బస్తీ రోడ్డులో ఫుట్‌ఫాత్‌పై వెలిసిన డబ్బాల తొలగింపు.

**బేగంపేట అక్టోబరు 25,ప్రభాతవార్త** వాహనాలు ప్రయాణించే రోడ్లు,ఫుట్‌ఫాత్‌లు ఆక్రమిస్తే కఠిన చర్యలు చేపడతామని నార్త్‌జోన్ ట్రాఫిక్ 1ఏసీపీ జి.శంకరరాజు హెచ్చరించారు.నార్త్‌జోన్ పరిధిలోనిఅన్ని ప్రాంతాల్లో ఆపరేషన్ రోప్ ను విజయవంతం చేస్తామని ఆయన తెలియజేసారు.ఫుట్‌ఫాత్‌ల ఆక్రమణ వల్ల 33శాతం పాదచారులు ప్రాణాలు కోల్పోతున్నారని,వారి రక్షణ కోసం ప్రతి ఫుట్‌ఫాత్‌ను రక్షిస్తామని,వారికి నడిచేందుకు అనుకూలంగా చర్యలు చేపడతామని ఆయన అన్నారు. బేగంపేట విమానాశ్రయం పక్కనే ఉన్న భగవంతాపూర్ బస్తీలో ఫుట్ ఫాత్ ఆక్రమణలను తొలగించామని, బేగంపేటలోని మిగిలిన అన్ని ప్రాంతాల్లోని ఫుట్ ఫాత్ ఆక్రమణలను తొలగించనున్నట్లు ట్రాఫిక్ ఏసీపీ తెలియజేసారు.బేగంపేట ప్రధాన రోడ్డుతో పాటు వివిధ బస్తీల్లో ఆక్రమణ చెరలో ఉన్న ఫుట్‌ఫాత్‌లను రక్షిస్తామని ఆయన తెలియజేసారు.ఉత్తర మండలం పరిధిలోని అన్ని ప్రాంతాల్లో ఫుట్‌ఫాత్‌లను పాదచారులు నడిచేందుకు వీలుగా అందుబాటులోకి తీసుకువస్తామని ఏసీపీ తెలియజేసారు.

## ఎంటిపిఎఆర్ టెక్నాలజీస్ లిమిటెడ్ కంపెనీ యూనియన్ ఎన్నికల్లో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ విజయం

**కూకట్‌పల్లి, అక్టోబర్ 25, ప్రభాతవార్త** బాలానగర్ పారిశ్రామికవాడలో ఉన్న ఎంటీపీఏఆర్ టెక్నాలజీస్ లిమిటెడ్ కంపెనీలో జరిగిన యూనియన్ ఎన్నికల్లో భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ తరపున పోటీ చేసిన మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ విజయం సాధించారు. శనివారం కంపెనీలో జరిగిన గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో వి.శ్రీనివాస్ గౌడ్ పోటీ చేసి సమీప బిఎంఎస్ అభ్యర్థి మెదక్ పార్లమెంటు సభ్యులు రఘునందన్ రావుపై ఆరు ఓట్ల తేడాతో ఘన విజయం సాధించారు. పోటీలో పాల్గొన్న శ్రీనివాస్ గౌడ్‌కు 193 ఓట్లు రాగా, పి రఘునందన్ రావుకు 187 ఓట్లు, అలాగే సిఐటియు అభ్యర్థికి 83 ఓట్లు పోలయ్యాయి. ఈ కార్యక్రమంలో చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి, రమేష్ యాదవ్, అక్కిరెడ్డి, మాయ బాల నర్సయ్య, కిరణ్, రాజేష్, సుధాకర్, కిశోర్, ఇతర కార్మిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేద రోగుల సహాయకులకు అన్నదానం



అన్నదానం చేస్తున్న అసద్,అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్,టిఎన్‌జిఓ కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీ

**గన్‌ఫౌండ్రి, అక్టోబర్ 25 ప్రభాతవార్త:** అసద్,అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వైద్యం కోసం పేద రోగులకు ఉచితంగా అన్నదానం చేశారు.ఎం.ఎన్.జె క్యాన్సర్ ఆసుపత్రి ఆవరణలో సుమారు 400 మంది పేదరోగులకు ట్రస్ట్ చైర్మన్,ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలనుంచి పేద రోగులకు ప్రతినెల మూడు వారాలపాటు అన్నదానం చేయడం,ముఖ్యంగా ముజీబ్ తల్లిదండ్రుల పేరిట అన్నదానం చేయడం పట్ల సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌జిఓ అసోసియేట్ అధ్యక్షులు కె.ఆర్. రాజ్‌కుమార్,ఎం.ఎన్.జె క్యాన్సర్ అధ్యక్షులు బి.శివకుమార్,కార్యదర్శి చంద్రశేఖర్,ఇఎన్‌టి రాజు పాల్గొన్నారు.



సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు నూతన సిఈఓగా బాధ్యతలు స్వీకరించిన అరవింద్ కుమార్ ద్వివేదిని శనివారం బోర్డు మాజీ సభ్యులు జె.ఎం.ఆర్, పాండు యాదవ్, శ్యామ్ నళిని కిరణ్, అనితా ప్రభాకర్‌లు మర్యాదపూర్వకంగా కలిసి శాలు కప్పి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియస్తున్న దృశ్యం

## తాతా అర్జున్ పహిల్వాన్ ఆదర్శం

### : యువ మల్లయోధుడు ఐతన్ ఆర్యన్ యాదవ్



బంగారు పతకం సాధించిన ఆర్యన్‌యాదవ్‌ను అభినందిస్తున్న దృశ్యం

**బేగంబజార్,అక్టోబర్ 25ప్రభాతవార్త:** ఇటీవల జరిగిన హైదరాబాద్ జిల్లా గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన కుస్తీ పోటిలల్లో గొల్లకిడికి జైభవానినగర్ ప్రాంతానికి చెందిన జై భవాని వ్యాయంశాలకు చెందిన యువ మల్లయోధుడు ఐతన్ ఆర్యన్‌యాదవ్ అండర్19 రాష్ట్ర స్థాయి చాంపియన్ షిప్ పోటిలో తన సమీపం ప్రత్యర్థిపై గెలిచి బంగారు పతకాన్ని సాధించారు.ఈ పోటిలో గెలిచిన యువ మల్లయోధుడు ఐతన్ ఆర్యన్ యాదవ్ మాట్లాడుతూ కుస్తీపోటిలలో రాణించడానికి తన తాత ఐతన్ అర్జున్‌యాదవ్ ఆదర్శమన్నారు.పలువురు మల్లయోధులు ఆర్యన్ యాదవ్‌ను అభినందించారు. జైభవానీ వ్యాయంశాల నిర్వాహకులు మల్లయోధుడు అర్జున్‌యాదవ్,జైహింద్‌యాదవ్,అభిమన్యుయాదవ్‌ల పర్యవేక్షణలో ఎంతో మంది యువకులకు కుస్తీ పోటిలల్లో శిక్షణ ఇస్తుంటారు.నేటి యువత విద్యతోపాటు క్రీడల్లో రాణిస్తే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందన్నారు.అందరు గౌరవిస్తారన్నారు.

## నిరాకరించిందని నిర్దాక్షణ్యంగా చంపేశాడు

### - అసోం యువతిపై హత్యాచారం.. నిందితుడు అరెస్ట్

**జూబ్లీహిల్స్, అక్టోబరు 25, ప్రభాతవార్త:** లైంగిక చర్యకు నిరాకరించిందని అసోంకు చెందిన ఒక మహిళపై దాడి చేసి అత్యాచారానికి పాల్పడి హత్య చేసిన నిందితుడిని పంజాగుట్ట పోలీసులు అరెస్ట్ చేశారు. పంజాగుట్ట ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ కథనం ప్రకారం.. ఈ నెల 23న బేగంపేటలోని ఇంపీరియల్ హౌజ్ అపార్ట్‌మెంట్స్ ఎదురుగా శ్రీసత్య టిఫిన్ అండ్ మీల్స్ సెంటర్ వద్ద ఒక మహిళ స్పృహ తప్పి పడి ఉండటాన్ని అక్కడే టీ స్టాల్ నిర్వహించే పోతమచెట్టి పండు గుర్తించి పోలీసులకు సమాచారం అందించాడు. లీసా(35)గా పోలీసులు అమెను గుర్తించారు. అప్పటికే ఆమె మృతి చెంది ఉండటంతోపాటు ఆమె శరీరంపై గాయాలుండటం, పక్కనే మద్యం సీసాలు ఉండటంతో హత్య కేసుగా నమోదు చేసి శవపంచానామా నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు దర్యాప్తు చేపట్టిన పంజాగుట్ట పోలీసులు అనంతపురం జిల్లా నల్లచెరువు మండలం ఎనమల్లపల్లి గ్రామానికి చెందిన వై. రెడ్డప్ప(38)గా గుర్తించారు. 22న రాత్రి 11.45 గంటల ప్రాంతంలో గ్రీన్‌ల్యాండ్స్ వద్ద ఒంటరిగా ఉన్న లీసాను పలకరించిన రెడ్డప్ప ఇద్దరు కలిసి సమీపంలోని నిర్జన ప్రాంతానికి వెళ్లి అక్కడ మద్యం సేవించారు. అనంతరం ఆమెతో లైంగిక చర్యకు పాల్పడ్డాడు. మరోసారి ప్రయత్నించగా లీసా నిరాకరించింది. దీంతో కోపోద్రిక్తుడైన రెడ్డప్ప ఆమెపై దాడికి పాల్పడి గొంతు నులిమి అత్యాచారం చేసి అనంతరం ఆమెను హతమార్చి అక్కడి నుంచి పరారైట్లు విచారణలో అంగీకరించాడు. కేసును ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేసిన ఎస్సైలు సురేష్, నరేష్, కానిస్టేబుల్ రవికుమార్, హోంగార్డు ఆనంద్‌లను ఆయన అభినందించారు. నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

## నిమ్స్ వైద్యవిద్యార్థినిని వేధిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

**జూబ్లీహిల్స్, అక్టోబరు 25, ప్రభాతవార్త:** నిమ్స్ ఆసుపత్రిలో పనిచేస్తున్న ఓ వైద్య విద్యార్థినిని వేధిస్తున్న వ్యక్తిపై పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. పంజగుట్ట పోలీసుల కథనం ప్రకారం.. నిమ్స్ ఆసుపత్రిలో పీజీ చివరి సంవత్సరం చదువుతున్న ఒక వైద్య విద్యార్థిని(30) ప్రార్థనకు వెళ్లిన సమయంలో ఏసుదాసు ఇమ్మరాజు అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. ఈ క్రమంలోనే ఆమె ఫోన్ నంబరు తీసుకున్న ఏసుదాసు ఆమెను ఫోన్‌కాల్స్, అసభ్యకర సందేశాలతో, నిత్యం వెంటపడుతూ వేధిస్తున్నాడు. ఇంటికి వెళ్లినా, ఆసుపత్రికి వెళ్లిన వెంబడిస్తుండటంతో ఆమె కొద్ది రోజుల కిందట కీసర పోలీస్ స్టేషన్లో సైతం ఫిర్యాదు చేసింది. అదేది లెక్కచేయకుండా వెంటపడటంతోపాటు బహుమతులు, ఆహారాన్ని హాస్టల్‌కు, పనిచేసే ప్రాంతానికి పంపుతున్నాడు. ఈ మేరకు వైద్య విద్యార్థిని పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులుకేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మెరుగైన చికిత్సకు ఆదేశం...ఎంతటి ఖర్చైనా వెనకాడేది లేదు

### మంత్రి అడ్లూరి లక్ష్మణ్

**సికింద్రాబాద్, అక్టోబర్ 25, ప్రభాతవార్త** యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న జగిత్యాల జిల్లా ధరూర్ క్యాంపు హాస్టల్ విద్యార్థి హిమేష్‌ను షెడ్యూలు కులాల అభివృద్ధి శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ శనివారం సాయంత్రం పరామర్శించారు. చికిత్స పొందుతున్న హిమేష్‌కు అందుతున్న వైద్య సేవలు గురించి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఆసుపత్రి వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. హిమేష్‌కు మెరుగైన సేవలు అందించాలని, ఎంతటి ఖర్చైనా భరిస్తామని ఈ సందర్భంగా ఆసుపత్రి యశోద హాస్పిటల్స్ డైరెక్టర్ పవన్ కుమార్ గోరుకంటికి మంత్రి లక్ష్మణ్ తెలిపారు. ఇదిలా ఉండగా పిడుగుపాటుతో తీవ్ర గాయాల పాలైన హిమేష్‌ను మెరుగైన చికిత్స కోసం మంత్రి ఆదేశంతో సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రికి తీసుకువచ్చిన విషయం తెలిసిందే. చికిత్స కోసం ఆస్పత్రికి తీసుకువచ్చిన వెంటనే కమిషనర్ ఎన్.క్షితిజ పరామర్శించిన విషయం తెలిసిందే. అత్యవసర చికిత్స నిమిత్తం యాజమాన్యానికి 5 లక్షల రూపాయలను మంజూరు చేసిన విషయం తెలిసిందే. జగిత్యాల జిల్లా



యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న హిమేష్‌ను పరామర్శించిన సోషల్ వెల్ఫేర్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్

ధరూర్ క్యాంపు ఎస్సీ హాస్టల్ విద్యార్థి హిమేష్ పిడుగుపాటు ప్రమాదంలో గాయపడటం బాధాకరమని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. హిమేష్‌కు అండగా ఉంటామని, కలత చెందవద్దని హిమేష్ తల్లిదండ్రులకు మంత్రి లక్ష్మణ్ ధైర్యం చెప్పారు. ఎస్సీడిడి అడిషనల్ డైరెక్టర్ సి.శ్రీధర్, హైదరాబాద్ డిడి ప్రవీణ్ రెడ్డి, ఏడి శ్రీనివాస్, ఉప్పు సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ రైతుల ప్రభుత్వం : మంత్రులు

**యూసుఫ్‌గూడ, అక్టోబర్ 25, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ రైతుల ప్రభుత్వం అనీ ప్రజా సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలు చేయడం జరిగిందని మంత్రులు పొన్నం ప్రభాకర్ వివేక్ వెంకట స్వాములు అన్నారు. శనివారం జూబ్లిహిల్స్ నియోజక వర్గంలోని ఎర్రగడ్డ రైతు బజారులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని రైతులను అభ్య ర్థించారు. కూరగాయల ధరలు ఎలా ఉన్నాయి.పంటదిగుబడి ఎలా ఉం ది, లాభాలు ఎలా వస్తున్నాయి, అనీ రైతులతో అప్యాయంగా పలుకరించి వారితో ముచ్చటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అనీ ఎప్ప టికి రైతులకు అండగా నిలుస్తుందని జూబ్లిహిల్స్ నియోజక వర్గంలో అన్నివ ర్గాల మద్దతు కాంగ్రెస్‌కే ఉందని పేర్కొన్నారు. అదేవిధంగా యూసుఫ్ గూడలో ఇంటింటికి ప్రచారం నిర్వహించి ఓట్లను అభ్యర్థించారు. యూసుఫ్‌గూడ ప్రధాన రహదారిలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆటో కార్మికులతో



ఎర్రగడ్డ రైతు బజారులో కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి.


మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకుని ఆటోను స్వయంగా నడిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఆటో డ్రైవర్లకు సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే శంకరయ్య, శివసేన రెడ్డి, గిరిధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ఆంజనేయస్వామి ఆలయ శిఖర ప్రతిష్ఠపన



**కొత్తూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త;** కొత్తూరు మండలంలోని మల్లాపూర్ తండాలో అభయ ఆంజనేయస్వామి దేవాలయంలో మాజీ ఉప సర్పంచ్ దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిఖర ప్రతిష్ఠ, నవగ్రహ విగ్రహ ప్రతిష్టాపన, గణపతి హోమం కార్యక్రమం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి దంపతులు పాల్గొని శిఖర ప్రతిష్ఠ నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, ఆంజనేయస్వామి ఆశీర్వాదాలతో ప్రజల జీవితాల్లో శాంతి, ఐశ్వర్యం, సుఖసంతోషాలు నిండాలని ఆకాంక్షించారు. రూ.8 లక్షల వ్యయంతో నిర్మించిన హనుమాన్ ఆలయం పూర్తి కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు రవి నాయక్, కాట్న రాజు,పిఎస్సిఎస్ డైరెక్టర్ చిర్ర రాజు, పాండు నాయక్,దశరథ్ నాయక్,మోహన్ నాయక్,చందర్ నాయక్,మాన్య నాయక్,తుల్చా నాయక్,శంకర్ నాయక్,రవి నాయక్,సోమ్లా నాయక్,లక్ష్మణ్ నాయక్,రాజు నాయక్,పీర్యా నాయక్,నరేష్ నాయక్,మాన్య నాయక్,తులసి రామ్ నాయక్, మహేందర్ నాయక్,దశరథ్ నాయక్,జగన్ నాయక్,వెంకటేష్ నాయక్, శంకర్ నాయక్,దేవేందర్ నాయక్,రాము నాయక్,రాజు నాయక్,శ్రీనివాస్ నాయక్, నరసింహారెడ్డి, దయానంద రెడ్డి, దామోదర్ రెడ్డి, జయేందర్ రెడ్డి,మురళీధర్ రెడ్డి, రవీందర్ రెడ్డి,దయ్యాల మల్లేష్,రాములు గౌడ్, బోకుల రాజు, శ్రీరాములు,పాండు,మైలారం నరేందర్,మోడీ దర్శన్,రాజు గౌడ్,శివరాజ్ మైపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ వర్సిటీలో ముగిసిన పుస్తక ప్రదర్శన



**అత్తాపూర్ అక్టోబరు25, ప్రభాతవార్త :** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం నాలెడ్జ్ మేనేజ్మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన వ్యవసాయ పుస్తక ప్రదర్శన శనివారం ముగిసింది. హైదరాబాదు, న్యూఢిల్లీకి చెందిన 8 పుస్తక ప్రచురణ సంస్థలు ఇందులో స్టాళ్ళను ఏర్పాటు చేశారు. రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల చెందిన యూజీ, పీ జీ, పీహెచ్డీ విద్యార్థులు ఈ రెండు రోజుల ప్రదర్శనను సందర్శించారు. దాదాపుగా ఈ రెండు రోజుల్లో 1000 మందికి పైగా విద్యార్థులు ఈ ప్రదర్శనను సందర్శించినట్లు విశ్వవిద్యాలయ గ్రంథపాలకుడు డాక్టర్ వివేకవర్ధన్ తెలిపారు. అలాగే, పలువురు అధ్యాపకులు ఈ ప్రదర్శనను సందర్శించి పలు పుస్తకాలను యూనివర్సిటీ సెంట్రల్ లైబ్రరీలో నూ, వివిధ కళాశాలల లైబ్రరీలోనూ కొనుగోలు చేసేందుకు ప్రతిపాదనలు అందించారు. మొదటి రోజు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ సిహెచ్ విద్యాసాగర్ పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. ఇందులో వ్యవసాయ కోర్సులకు సంబంధించిన, అలాగే వివిధ పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను ఈ ప్రదర్శనలో ఉంచారు. వ్యవసాయ పుస్తక ప్రదర్శనను అసిస్టెంట్ ప్రొఫెసర్ ఇన్ లైబ్రరీ సైన్స్ డాక్టర్ ఎన్ పి రవికుమార్, అలాగే విశ్వవిద్యాలయ గ్రంథపాలకులు డాక్టర్ వివేకవర్ధన్లు సమన్వయపర్చారు. రెండో రోజు ప్రదర్శనలో విశ్వవిద్యాలయ పరిశోధన సంచాలకులు డాక్టర్ బలరాం, డీన్ అగ్రికల్చర్ డాక్టర్ ఝాన్సీ పాల్గొని వివిధ పుస్తకాలను వారు పరిశీలించారు.

## రాష్ట్రస్థాయి క్రీడలకు ఎన్నికైన విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే వీర్లపల్లి

**కేశంపేట అక్టోబర్ 25 ప్రభాతవార్త** రాష్ట్రస్థాయి క్రీడలకు ఎన్నికైన విద్యార్థులను తొమ్మిది రేకుల గ్రామానికి చెందిన విద్యార్థులను ఎమ్మెల్యే విర్లపల్లి శంకర్ అభినందించారు.కేశంపేట మండల పరిధిలోని తొమ్మిదిరేకుల గ్రామానికి చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి క్రీడల్లో విశేష ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు . ఎస్ జి ఎఫ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్14 రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో కేశంపేట మండల పరిధిలోని ఇప్పలపల్లి గ్రామంలో వీఐపీ పాఠశాల విద్యార్థులు లాలమోని లాస్య నందిని వాలీబాల్ విభాగంలో, లాంగ్ జంప్ విభాగంలో లాలమోని సాయి వర్షిత్ అత్యుత్తమ



ప్రదర్శన కనబరిచి పతకాలు సాధించారు.ఈ సందర్భంగా షాద్‌నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి, మీ ప్రతిభతో పుట్టి పెరిగిన గ్రామానికి, మండలానికి గౌరవం తెచ్చారని అన్నారు. భవిష్యత్తులో జాతీయ స్థాయిలోనూ రాణించి ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పీఈటీ రాజన్, గ్రంథాలయ కమిటీ వైస్ చైర్మన్ నక్క బాల్ రాజ్ యాదవ్, రఘు తదితరులు పాల్గొన్నారు.

## అవాస్తావాల ప్రచారం చేస్తున్న యూట్యూబర్లపై లీగల్ చర్యలు

**యూసుఫ్‌గూడ, అక్టోబర్ 25, ప్రభాతవార్త :** హెచ్‌కె పర్మనెంట్ మేకప్ క్లినిక్‌పై సోషల్ మీడియా వేదికగా అవస్తావాలు నిరాధారమైన విషయాలు ప్రచారం చేస్తున్న యూటూబ్ చానళ్ళపై న్యాయపరంగా చర్యలు తీసుకుంటామని ఇప్పటికే వారిపై పోలీసులకు ఫిర్యాదు చేశామని హెచ్‌కె పర్మనెంట్ క్లినిక్ వ్యవస్థాపకురాలు హర్షిత వెల్లడించా రు. శనివారం ఫిలిం చాంబర్‌లో విలేకరుల సమావేశంలో ఆమె లీగల్ అడ్వైజర్ నాగుర్ బాబుతో కలిసి మాట్లాడారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా వైద్యాన్ని అందిస్తున్నామని తెలిపారు. కొరియా నుంచి తాము ఎక్కువగా వైద్య పరికరాలను దిగుమతి చేసుకుని నిబంధనలు పాటిస్తూనే వైద్యాన్ని చేస్తున్నామని తెలిపారు. డాక్టర్ నర్సింహరావు మాట్లాడుతూ హెచ్‌కె పర్మనెంట్ మేకప్ క్లినిక్‌లో నిష్ణాతులైన వైద్యులతో వైద్యం అందిస్తున్నప్పటికి కొంత మంది కావాలని కుట్రపూరితంగా సోషల్ మీడియా దుష్ప్రచారం చేశారని వారిపై ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈఅంశంపై పోలీసులు విచారణ చేస్తున్నారని కేసు కూడా నమోదు అయిందని తెలిపారు.

